ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 01.02.2026 సమయం: 14.40 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో యువశక్తిని పెంపొందించేందుకు మూడు కర్తవ్యాలతో 2026-27 బడ్జెట్ రూపొందించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.

2. కేంద్ర బడ్జెట్ 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

3. కేంద్ర బడ్జెట్ లో దేశ వ్యాప్తంగా ప్రతిపాదించిన 7 హైస్పీడ్ రైల్ కారిడార్లలో మూడింటిని హైదరాబాద్ కేంద్రంగా ప్రకటించారు.

4. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావును మరికాసేపట్లో హైదరాబాద్ లోని ఆయన నివాసంలో సిట్ అధికారులు విచారించనున్నారు.

**నిర్మల - బడ్జెట్**

భారత ఆర్థిక ప్రయాణం 7 శాతం వృద్ధితో స్థిరంగా సాగుతోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్ర నిర్మల సీతారామన్ అన్నారు. ఈరోజు పార్లమెంట్ లో మంత్రి వరుసగా తొమ్మిదవ సారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. దాదాపు 80 నిమిషాలకు పైగా సాగిన ప్రసంగంలో మంత్రి మాట్లాడుతూ... వికసిత్ భారత్ లో భాగంగా యువత ఆకాంక్షలకు అద్దం పట్టేలా ఈ బడ్జెట్ ను తీసుకొచ్చామని, పేదలు బలహీన వర్గాలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధి కోసం కేంద్ర

ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఆర్థిక వృద్ధి వేగవంతం చేయడం , ప్రజల సామర్థ్యాన్ని పెంపొందించడం , అందరికీ సౌకర్యాలు, అవకాశాలు కల్పించడమే ఈ బడ్జెట్ మూడు కర్తవ్యాల ని చెప్పారు. ఇది సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ఆధారిత బడ్జెట్ అని పునరుద్ఘాటించారు. ప్రపంచ మార్కెట్లతో మన దేశాన్ని అనుసంధానిస్తున్నామని, ఎగుమతులపై ఆధారపడడం తగ్గించుకున్నామని పేర్కొన్నారు. ఆర్థిక ప్రణాళికపై అంతర్జాతీయ పరిణామాల ప్రభావం ఉందని, జీఎస్టీ, లేబర్ కోడ్ తదితర రంగాల్లో సంస్కరణలు తెచ్చామన్నారు.

**S/B - FM-ON-VIKSIT-BHARAT**

ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం , సరళతరం చేసిన ఫారాలు అందుబాటులోకి వస్తాయని, సామాన్యులు సైతం ఫైల్ చేసేలా మార్పులు చేపట్టామని మంత్రి చెప్పారు. సవరించిన పన్ను రిటర్నుల దాఖలు గడువును డిసెంబర్ 31 నుంచి మార్చి 31 వరకు పొడిగించామన్నారు.

(NIRMALA BYTE … ON TAX)

రహదారి ప్రమాదాల పరిహారం వడ్డీపై పన్ను తొల గించామన్నారు. చదువులు , వైద్యంపై టీడీఎస్ 5 నుంచి 2 శాతానికి తగ్గించడంతో పాటు చిన్న పన్ను చెల్లింపుదారుల కోసం ప్రత్యేక పథకం తీసుకొస్తున్నట్లు తెలిపారు. 10 వేల కోట్ల రూపాయిలతో వచ్చే ఐదేళ్లకు బయోఫార్మా శక్తి పథకం తీసుకొస్తున్నామని తెలిపారు. ఫార్మా విద్య , పరిశోధనకు జాతీయ స్థాయిలో కొత్త విద్యాసంస్థలు ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. దేశీ సెమీ కండక్టర్ రంగం అభివృద్ధి కోసం ఇండియా సెమీ కండక్టర్ మిషన్ 2.0 తీసుకొస్తున్నామని , దీనికోసం 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు.

NSD

**రేర్ ఎర్త్ మినరల్స్**

అత్యాధునిక ఆయుధాల్లో ఉపయోగించే రేర్ ఎర్త్ మినరల్స్ వెలికితీసి, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు ఒడిశా , కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో నాలుగు ప్రత్యేక కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ రాష్ట్రాల కోసం ప్రత్యేక మైనింగ్ మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఖనిజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రపంచస్థాయి కంటైనర్ ఉత్పత్తి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

NSD

## PM- BUDGET EARLY

2026–27 కేంద్ర బడ్జెట్ ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చారిత్రకమైన బడ్జెట్‌గా అభివర్ణించారు. వీడియో సందేశం ద్వారా ప్రధానమంత్రి మాట్లాడుతూ ... 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధన దిశగా దేశ ప్రయాణానికి ఈ బడ్జెట్ పునాదిగా నిలుస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్ 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని , సంస్కరణల ప్రయాణాన్ని మరింత బలపరుస్తూ వికసిత భారత్‌కు స్పష్టమైన మార్గదర్శకాన్ని రూపొందించిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరపు బడ్జెట్ మన దేశ సంస్కరణల వేగానికి కొత్త శక్తిని ఇస్తుందని ప్రధానమంత్రి తెలిపారు.

**(బైట్ –నరేంద్ర మోదీ)**

**NSD**

## MEETING WITH PRESIDENT

ఇవాళ కేంద్ర బడ్జెట్ 2026-27ను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ముందు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఉదయం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఇతర ఉన్నతాధికారులు ఆర్థిక మంత్రి తో పాటు ఉన్నారు. అంతకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మో దీ అధ్యక్షతన పార్లమెంట్ భవన్‌లో కేంద్ర కేబినెట్ సమావేశమై,

2026-27 కేంద్ర బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. జనవరి 28న ప్రారంభమైన ఈ బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 2 వరకు కొనసాగుతాయి.

MS

**NV REDDY:**

కేంద్ర బడ్జెట్ లో సెమీ కండక్టర్ ఇండస్ట్రీకి ఇచ్చిన ప్రాధాన్యతపై సీఐఐ ప్రతినిధి ఎన్వీ రెడ్డి ఆకాశవాణి తో మాట్లాడుతూ...

**బైట్ ... NV REDDY**

**BK**

**బడ్జెట్ - రైళ్లు**

ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ లో ఏడు నగరాల మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్లు ప్రకటించారు. ఇందులో మూడు కారిడార్లు హైదరాబాద్ కేంద్రంగా కారిడార్లతో దక్షిణ భారతదేశంలో హైదరాబాద్ ఒక ప్రధాన రవాణా హబ్‌గా అవతరించబోతోంది . వీటిలో పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై లు ఉన్నాయి

**(బైట్ రైల్ కారిడార్ నిర్మలా సీతారామన్)**

ఈ కారిడార్ల వల్ల పుణె, బెంగళూరు నగరాల నుండి హైదరాబాద్ కి చేరుకునే సమయం గణనీయంగా తగ్గుతుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లాలంటే రైలులో కనీసం 8 నుండి 12 గంటల సమయం పడుతుండగా.. . ఈ హైస్పీడ్ కారిడార్ పూర్తయితే కేవలం 3 గంటల్లోనే గమ్యస్థానానికి చేరుకోవచ్చని అంచనా. గంటకు 250 నుండి 320 కిలో మీటర్ల వేగంతో ప్రయాణించే ఈ రైళ్ల వల్ల నగరాల మధ్య దూరం గణనీయంగా తగ్గుతుంది. ఈ కారిడార్ల వెంబడి పారిశ్రామిక క్లస్టర్లు, లాజిస్టిక్స్ పార్కులు ఏర్పడతాయి.

NSD, DESK

**కేసీఆర్**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును ఈరోజు హైదరాబాద్, నంది నగర్ లోని ఆయన నివాసంలో సిట్ అధికారులు విచారించనున్నారు. ఈ మధ్యాహ్నం 3

గంటలకు విచారణకు తాను అందుబాటులో ఉంటానని ఇప్పటికే సిట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. కాగా, చంద్రశేఖరరావును విచారించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తోంది.

డెస్క్

**FTCCI:**
ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ( FTCCI) ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ 2026–27 ప్రత్యక్ష ప్రసారం, బడ్జెట్‌పై స్పందన కార్యక్రమం ఈరోజు హైదరాబాద్‌లోని రెడ్ హిల్స్ లో ఉన్న ఎఫ్‌టీసీసీఐ కార్యాలయంలో నిర్వహించారు. కేంద్ర బడ్జెట్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన అనంతరం, FTCCI అధ్యక్షుడు రవి కుమార్ మాట్లాడుతూ...

**బైట్ ... FTCCI అధ్యక్షుడు రవి కుమార్**

PTC, HYD

**బడ్జెట్ రియాక్షన్స్**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల రాష్ట్ర వ్యాప్తంగా సానుకూలంగా స్పందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు ఆకాశవాణితో మాట్లాడారు. ఇప్పుడు వారి స్పందనలు విందాం...

1. భారతి రెడ్డి, గృహిణి, రాజన్న సిరిసిల్ల జిల్లా
2. దుస్సా నరేష్, మెడికల్ షాప్ నిర్వాహకుడు, వరంగల్

**పిటిసి, సిరిసిల్ల/వరంగల్**